259) సోమ/కాపీ

ప॥ బిగిసి యూపె నీకు బెట్టని కోట । యెగసక్కెలకు నీకు యేమిసేసుకొంటివి ॥

చ॥ కోపగించుకోబోగా కొలిచి మొక్కవలసె । తీపుల దిట్టినందుకు దీవించవలసె ।
చూపుల జంకించగాను నూడుపెనగ వలసె । యేపున నెంతకు నెంత యేమి సేసుకొంటివి ॥

**********************************************************************************************************



**********************************************************************************************************

చ॥ చేపట్టి తియ్యగబోగా చెక్కులు నొక్కవలసె । చేవమీర నవ్వగాను సిగ్గుపడవలసె ।
కావరించి పైకొనగా కైవశము గావలదె । యే (యీ) విధాన నుండి వుండి యేమిసేసుకొంటివి ॥

చ॥ కాకలసేయగబోగా గక్కన గూడవలసె । పోకముడి యంటగాను భోగించవలసె ।
వేకపు శ్రీవేంకటేశ వెలది గలిసి తిట్టె । యేకట నీయంత నీవు యేమి సేసు కొంటివి ॥